నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
సోమవారం | ఫిబ్రవరి 17, 2025 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని యన్మంగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 సంవత్సర పదవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వారు ఆనాటి పూర్వ ఉపాధ్యాయులతో కలుసుకొని వారి విద్యార్థి దశలో స్నేహితులతో ఉపాధ్యాయులతో సోదరభావంతో చదువుకుంటూ కొన్ని సందర్భాల్లో చేసిన చిలిపి చేష్టలు,ఆ నాటి ఉపాధ్యాయులు నేర్పిన విద్యా బుద్ధులు గుర్తు చేసుకున్నారు.దాదాపు ముప్పై సంవత్సరాలు గడిచినా నేటికీ తమ స్నేహితులతో ఆనాటి ఉపాధ్యాయులతో ఒకే సారి కలుసుకోవడంతో వారి కళ్లలో ఆనందబాష్పాలు,ఆనాటి మధుర జ్ఞాపకాలు చిరస్థాయిగా గుర్తుంటాయని తమ స్నేహాన్ని స్నేహంగా కాకుండా మంచి చెడులను కూడా పాలు పంచుకొనే విదంగా గుర్తుంచుకోవాలి అని చెప్పుకొచ్చారు దీంతో పాటు తమ బ్యాచ్ కలిసి ఆ పాఠశాలకు 25000రూపాయలతో లాకర్‌ను అందజేశారు. ఇంకా ముమ్ముందు తమ ఎదుగుదలను బట్టి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు కృష్ణ గౌడ్ ,నర్సింహులు, యాదయ్య,రామాంజనేయులు, వెంకట్‌రాములు ,చెన్నయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ ధాన్యం పంటలకు అధిక ధర

నవతెలంగాణ -నవాబ్ పేట

మండల కేంద్రము లోని బాలాజీ మార్కెట్ యార్డుకు ఆదివారం రైతులు వేరుశనగ ధాన్యాన్ని భారీగా తీసుకుని వచ్చారు.ఒక్క రోజే 10,071 బస్తాలు,3021క్వింటాళ్ళ ధాన్యం వచ్చిందని మార్కెట్ యార్డు కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ ధాన్యానికి మొదటి రకం 6960 అధిక ధర పలికింది అని అత్యల్ప 4809 ధర పలికింది అని అన్నారు. దీంతో పాటు స్వల్పంగా రాగులు,చింతపండు, నువ్వులు చింత గింజలు వచ్చాయని తెలిపారు.

గిరిజనలందరూ ఐకమత్యంగా ఉండాలి

- సంతు సేవాలాలను ఆదర్శంగా తీసుకోవాలి
- మండల అధ్యక్షులు శ్రీను నాయక్

నవతెలంగాణ-మిడ్జిల్



గిరిజన అందరూ ఐకమత్యంగా ఉండాలని సంత్ సేవాలాల్ సంఘం మండల అధ్యక్షులు జరిపుల శ్రీనివాస్ నాయక్ అన్నారు. గిరిజనులు అందరూ సంతు సేవాలాల్ ను ఆదర్శంగా తీసు కుని గిరిజనులు అందరూ ఎదగాలని చెప్పారు.గల్లి నుంచి ఢిల్లీ దాకా,విదేశాల్లో కూడా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బిడ్డలకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని గిరిజన తండాల మహి ళలు, విద్యార్థులు, యువకులు పాల్గొని విజయవంత చేసినందుకు గిరిజన నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.గిరిజన అందరూ ఐకమత్యంగా ఉండాలని ఆయన కోరారు.

కొడుకు ఆచూకీ కోసం పోలీసులకు తల్లి ఫిర్యాదు

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన బైండ్ల సత్యమ్మ (45),బైండ్ల ఆదిత్య (4) కనబడటం లేదని కూతురు సువర్ణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇంట్లో నుంచి తన దగ్గరకు హైదరాబాద్ కు తోలుకొని వస్తానని చెప్పి వచ్చే సమయంలో ఎక్కడో తప్పిపోయారని తెలిపారు. ఎక్కడ వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని తన తల్లి కొడుకు ఆచూకీ కోసం వెతికి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది.ఈ సందర్భంగా కూతురు సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సత్యం తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ- మిడ్జిల్

గుర్తుతెలియని వాహనం ఢీకొని రాఘవేందర్ (25) సంవత్సరాలు మృతి చెందిన సంఘటన మండలంలోని మిడ్జిల్ ప్రధాన రహదారిపై వేముల గ్రామ శివారులో గుర్తిలేని వాహనం ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం, వెంకటాపూర్ గ్రామానికి చెందిన రాఘవేందర్. బంధువుల పెళ్లి కోసం మిడ్జిల్‌కు వచ్చారు. తిరిగి తన స్వగ్రామానికి బైక్ పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది.దీంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చికెన్ తినలేం..మటన్ కొనలేం.

- కోళ్ల వ్యాధితో భయపడుతున్న ప్రజలు
- మటన్ కిలో రూ.700, చికెన్ రూ.200



ఆదివారం మటన్ విక్రయిస్తున్న వ్యాపారి

నవతెలంగాణ- బాలానగర్

కరోనా మాదిరిగానే ప్రజలకు వచ్చినట్లు నేడు కోళ్లకు వ్యాధి రావటంతో ప్రజలు భయాందోళనను చెందుతున్నారు.మటన్ 700 కిలో ఉంటే. చికెన్ 200 కిలో ఉంది..నేడు ప్రజలు చికెన్ కొనాలంటే భయపడుతున్నారు.చికెన్ తినలేము మటన్ కొనలేమంటూ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.నేడు ఆదివారము కావడంతో ప్రజలు ప్రతి ఆదివారం మటన్, చికెన్ ,చేపలు తింటూ కాలం గడుపుతారు.చికెన్‌కు రోగం రావడంతో మటన్ కొనలేక తినలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఆంధ్ర నుంచి తెలంగాణకు రావలసిన కోళ్ల విక్రియలు సరిహద్దుల వద్ద పోలీసులు నిలిపివేస్తున్నారు. దీంతో ఎక్కడికక్కడ నిలిపివేయడంతో పెళ్లిళ్ల సీజన్ కావడంతో ప్రజలు చికెన్ పెండ్లిలో వాడుకుంటున్నారు.

మార్కెట్ లో ఉచిత భోజనం

నవతెలంగాణ- నవాబ్ పేట



నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుంచి తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా కొనసిందని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి తెలిపారు.దీంతో పాటు ఉదయం 6 గంటలకు ఫతేపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంతం దగ్గర వానర సమూహమునకు (కోతులకు) పండ్లు కూరగాయలు ఆహారముగా పంపిణీ చేశారు.దీంతో పాటు మండల కేంద్రానికి చెందిన ముంత పద్మమ్మ శ్రీనివాసులు దంపతుల కుమారుడు నరేష్ స్వప్నల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్,మండల వ్యాపార సంఘ అధ్యక్షులు సుధాకర్ చారి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు పుట్టోనిపల్లి లోకేష్ నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ టంకర నిరంజన్, జేకె ట్రస్ట్ డైరెక్టర్ హృదయ్ పవిత్ర చారి,పుట్టి మహేష్ కుమార్,నాగలింగం,రఘు,నరేష్ సహదేవ్,కృష్ణయ్య పాల్గొన్నారు.

ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విద్యార్థులకు పతకాలు

- మూడు పతకాలు సాధించిన జీకే మాస్టర్ షోటోకాన్ విద్యార్థులు

నవతెలంగాణ-మహబూబ్ నగర్



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన 4వ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ తెలిపారు. ఆయా విభాగాల్లో వి. సాయి వర్షిని, ఆర్. ప్రకాష్ లు మెరుగైన ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా కే. శ్రీచరణ్ చారి రజత పతకం పొందినట్లు తెలిపారు. విద్యార్థులకు తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ ట్రెజరర్ రామస్వామి పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు పతకాలు సాధించడం జీకే షోటోకాన్ ఫౌండర్ చీఫ్ జి. కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్న మాస్టర్లు నవీన్ కుమార్ , తిమ్మప్పలను అభినందించారు.

తెలంగాణకు బడ్జెట్ తీసుకురాని మంత్రులు, ఎంపీలు
రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్రానికి సామాజిక రంగాలకు సరైన వాటా తీసుకరాని కేంద్ర మంత్రులు, ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమండ్ చేశారు.అదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని అరుంధతి భవన్‌లో జరిగిన 2025-26 కేంద్ర బడ్జెట్ వివిధ రంగాలపై ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో 50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్ పెట్టి శ్రామిక వర్గాలకు రైతు వ్యవసాయ, కూలీలకు మధ్యతరగతికి వారికి తీరని అన్యాయం చేసిందన్నారు.సామాజిక తరగతులైన దళిత గిరిజన మైనార్టీ వెనుకబడిన తరగతులకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపిందన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా 18, 19 తేదీల్లో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిరసనలు ఆందోళనలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఉపాధి హామీకి గత బడ్జెట్ కన్నా 30 కోట్లు తగ్గించి 86 వేల కోట్లు ఇవ్వడమంటే వ్యవసాయ కూలీలను మోసం చేయడమేనని తెలిపారు.3 కోట్ల జనాభా ఉన్న ముస్లింలకు మూడున్నర వేల కోట్ల బడ్జెట్ కేటాయించారని తెలిపారు. మహిళల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, రైతాంగానికి కూడా బడ్జెట్లో ఉపశమనం లేదని, మద్దతు ధర, సబ్సిడీ ,రుణమాఫీకి ఊరట లేదన్నారు.13 నెలలు పోరాడిన ఫలితంగా నల్లచట్టాలని వెనక్కి తీసుకున్న ప్రభుత్వం. ఆకలి చావులు పెంచేరకంగా బడ్జెట్ ఉందని ఆయన విమర్శించారు. కార్మికుల సంక్షేమానికి ఎలాంటి కేటాయింపులు బడ్జెట్లో లేవని, కార్మిక సంఘాల కార్మికులకు రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు ప్రతిపాదనలు లేవని, 10వేల పరిశ్రమలు మూతపడి ఉన్నాయని,వాటి పునరుద్ధరణకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపుల్లో లేదని, సామాజిక తరగతులైన దళితులకు మైనార్టీలకు గిరిజనులకు బడ్జెట్లో మండి చేయి చూపి, మహిళా సంక్షేమానికి తూట్లు పొడిచి, ఆహార సబ్సిడీ తగ్గించి ,విద్యా వైద్యం వ్యాపారంగా మార్చారన్నారు. పేదలకు మధ్యతరగతికి 30 శాతం పన్నులు విధించి వాళ్ల పీకలు నొక్కేవిధంగా వ్యవహరి స్తున్నారని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధిని కుంటుపరిచేరకంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం వ్యవ హరిస్తూ ఉన్నదన్నారు. 8 మంది ఎంపీలను గెలిపించిన రాష్ట్రానికి మొండి చేయి చూపిన ఎంపీలు మంత్రులు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు బడ్జెట్లో ఏమాత్రం న్యాయం జరగలేదని పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా రాలేదని రైల్వే లైన్ల ఏర్పాటు గాని కొత్త ప్రాజెక్టులకు గాని మోక్షం లేదని బడా కార్పొరేట్లకు 22 శాతం పన్నులు విధించి, ఉద్యోగ కార్మికులపై 30శాతం పన్నులు వేయడమంటే బీజేపీ యొక్క నైజం బయట బడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదం చేస్తే సీపీఐ(ఎం) హర్షిస్తుందన్నారు. రైతు భరోసా తక్షణం విడుదల చేయాలని. ఇందిరమ్మ ఇళ్లకు అధిక బడ్జెట్ కేటాయించాలన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానం అమలు పరచాలని, బీసీ జనాభా తగ్గింపు విషయంలో స్పష్టతనివ్వాలన్నారు. సర్పంచ్ల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం సీపీఐ(ఎం) అదేవిధంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ సీపీఐ(ఎం) రథసారథిగా ఉమ్మడి జిల్లా వాసి జాన్‌వెస్లీ ఎన్నిక కావడం స్వాగతిస్తున్నామన్నారు. దేశం క్లిష్టసమస్యల్లో ఉన్న తరుణంలో వామపక్ష పార్టీలు ఐక్య ఉద్యమాలు చేయాల్సినవసరముందన్నారు. రాష్ట్రంలో మారుతున్న మారుతున్న రాజకీయ పరిణాల సమయంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వెస్లీ ఎన్నిక కావడం సంతోషకరమన్నారు.జాన్‌వెస్లీ విద్యార్థి దశ, యువజన సంఘాలలో అనేక ప్రజాఉద్యమాలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన వ్యక్తి అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా పోరాటాలు చేయడంలో దిట్ట అయిన జాన్‌వెస్లీ రాష్ట్ర కార్యదర్శి కావడం హర్షనీయన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ,వెంకట్ రాములు ,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌ఉబేదుల్లా కొత్వాల్, ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్దన్,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి,బి.చంద్రకాంత్,వి.పద్మ, ప్రజాసంఘాల నాయకులు. తిమ్మప్ప, హనుమంతు, ఆది లక్ష్మయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్ కిషన్ తదితరులు ఉన్నారు.



మిర్చి కనీస మద్దతు ధర రూ.25 వేలు ప్రకటించాలి


– సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.25 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోతున్నది. క్వింటాల్‌కు రూ25,000 వుండాల్సిన పరిస్థితి నుంచి రూ.12,000లకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారు. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఒక రైతు గుండెపోటుతో మరణించారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీగా డిమాండ్ చేస్తున్నాం. పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపు చేయడం ప్రతి ఏటా జరుగుతున్నది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారు. ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. మరోవైపు దిగుబడులు బాగా తగ్గాయి. ఎకరాకు 30, 40 క్వింటాళ్ళు దిగుబడి రావాల్సి ఉండగా క్రిమీకీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గింది. రైతులకు ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉంది. దీంతో వివిధ జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తున్నారు.రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్‌కు రూ.25 వేలు ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిరపకు మంచి ధర ఉన్నందున వ్యాపారులకు పోటీగా మార్క్‌ఫెడ్ ద్వారా రూ.25 వేలకు క్వింటాల్ కొనుగోలు చేసినప్పటికీ ఎలాంటి నష్టం రాదు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి' అని కోరారు.



వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర బడ్జెట్

- పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదాపై బీజేపీ మంత్రులను నిలదీయండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి పలువురు సన్మానం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2025 -26 ఏడాదికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించి సంక్షోభంలోకి నెట్టిందని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ ఆరోపించారు.ఆదివారం పట్టణంలోని అరుంధతి భవన్లో కేంద్ర బడ్జెట్ వివిధ రంగాలపై ప్రభావం అనే అంశంపైసీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టి సాగర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్లో 50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్ పెట్టి శ్రామిక వర్గాలకు రైతు వ్యవసాయ కూలీలకు మధ్యతరగతికి శఠగోపం పెట్టిందని, సామాజిక తరగతులైన దళిత గిరిజన మైనార్టీ వెనుకబడిన తరగతులకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపిందని ఆరోపించారు. ఉపాధి హామీకి గత బడ్జెట్ కన్నా 30 కోట్లు తగ్గించి 86 వేల కోట్లు ఇవ్వడం అంటే వ్యవసాయ కూలీలను మోసం చేశారని తెలిపారు. రైతాంగానికి కూడా బడ్జెట్లో ఉపశమనం లేదని, మద్దతు ధర, సబ్సిడీ ,రుణ మాఫీకి ఊరట లేదని లేదన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతులు ప్రతి రోజు వేల సంఖ్యలో చనిపోతున్న ప్రభుత్వానికి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు సబ్సిడీలు ఇస్తూ రైతులు మధ్య తరగతి ప్రజల పైన భారాలు మోపిందని వారు అన్నారు. ఎటు చూసినా వ్యవసాయ రంగానికి ఊరట ఇచ్చే ఒక్క చర్య కేంద్ర ప్రభుత్వం చేపట్టలేదని వారు అన్నారు., 13 నెలలు పోరాడిన ఫలితంగా నల్లచెట్టాలని వెనక్కి తీసుకున్న ప్రభుత్వం. ఆకలి చావులు పెంచరకంగా బడ్జెట్ ఉందని ఆయన విమర్శించారు. కార్మికుల సంక్షేమా నికి ఎలాంటి కేటాయింపులు బడ్జెట్లో లేవని, కార్మిక సంఘాలు అన్ని 26,000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే, అందుకు ప్రతిపాదనలు లేవని, 10 వేల పరిశ్రమలు మూతపడి ఉన్నాయని ,వాటి పునరు ద్ధరణకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపుల్లో లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ,వెంకట్ రాములు ,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, ప్రముఖ న్యాయవాది బెక్కాం జనార్దన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, బి చంద్రకాంత్,వి పద్మ, వివిధ ప్రజాసంఘాల నాయ కులు.తిమ్మప్ప, హనుమంతు, ఆది లక్ష్మయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

జాన్ వెస్లీకి ఘన సన్మానం



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తది తరువాత తొలిసారి జిల్లాకు వచ్చిన జాన్ వెస్లీ వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఆది జాంబవ అరుంధతి సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం , మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐద్వా ,తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, అవాజ్, ఎస్ఎఫ్ఐ ,పాలమూరు యూనివర్సిటీ జేఏసీ,హన్వాడ జడ్చర్ల బాలనగర్,అడ్డాకుల భూత్పూర్, రాజాపూర్, టౌన్, దేవరకద్ర, పార్టీ మండలాల కమిటీల నుంచి, దళిత సంఘాల నాయకులు పాల్గొని సన్మానించారు.

ఉదండాపూర్ నిర్వాసితులకు అండగా నిలబడతా

- మీ కోసం ఎవరితోనైనా పోరాడుతా
- మీ సమస్యను నా సమస్య అనుకొని పోరాడుతున్నా
- గత ప్రభుత్వం చేసిన తప్పుకు నేను శిక్ష అనుభవిస్తున్నా
- నిర్వాసితులకు ముందునవన్నీ మంచి రోజులే
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



నవతెలంగాణ- జడ్చర్ల

తాను ఎప్పుడూ ఉదండాపూర్ నిర్వాసితులకు అండగా నిలబడతానని, అధికార పక్షానికి చెందిన శాసనసభ్యుడినైనా అవసరమైతే వారి కోసం ఎవరితోనైనా పోరాడుతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పునరుద్ఘాటించారు. మీ సమస్య నా సమస్య అనుకొని పోరాడుతున్నా, గత ప్రభుత్వం చేసిన తప్పుకు నేను శిక్ష అనుభవిస్తున్నా అని చెప్పారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ముందున్నవన్నీ మంచి రోజులేనని భరోసా ఇచ్చారు. ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై ఆదివారం హైదరాబాద్ లోని జలమండలి కార్యాలయంలో రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించిన ఉన్నతస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో అనిరుధ్ రెడ్డి పాల్గొని, ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలను మంత్రికి, ఇతర అధికారులకు వివరించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలు, వారికి పునరావాస సహాయం పెంచాలనే విషయంగా తాను ఎమ్మెల్యే కాకముందు నుంచీ పోరాడుతున్నానని, ఎమ్మెల్యే అయ్యాక మొదటి అసెంబ్లీ సమావేశంలో కూడా ఈ సమస్య గురించే మాట్లాడానని గుర్తు చేసారు.ఉదండాపూర్ ప్రాజెక్టు పాలమూరు ప్రాజెక్టుకు గుండె వంటిదని ఇది పూర్తయితే దీని ద్వారా కుడి, ఎడమ కాల్వలకు నీళ్ల అందిస్తేనే 8 లక్షల ఎకరాలకు నీళ్ల అందుతాయని గుర్తు చేసామన్నారు. పాలమూరు ప్రాజెక్టులో అందరికంటే ఎక్కువగా నష్టపోయింది ఉదండా పూర్, వల్లూరు గ్రామస్తులేనన్న విషయాన్ని మంత్రి ఉత్తమ్ కు వివరించానని తెలిపారు. నిర్వాసితులకు ఇచ్చే పరిహారాన్ని పెంచే విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని గుర్తు చేసారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు సామర్థ్యాన్ని ఒక టీఎంసీ పెంచి, ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.30 వేల కోట్లు పెంచుకుందన్నారు.ఆ సమయంలోనే ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పట్టించుకొని ఉంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమైయ్యేదని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. అప్పుడు ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పరిష్కరించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుకు ఇప్పుడు తాను శిక్ష అనుభవించాల్సి వస్తోందని అనిరుధ్ రెడ్డి వాపోయారు. పరిహారం మొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవని అంటే తాను అంగీకరించనని మరోసారి స్పష్టం చేసారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచాల్సిందేనని సమావేశంలో తాను తేల్చి చెప్పానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. తాను ఉదండాపూర్, వల్లూరు తో పాటు మిగిలిన 7 తాండాలకు చెందిన గ్రామస్తుల పక్షాన నిలబడి పోరాడుతానని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. దీని కోసం ఎవరితోనైనా పోరాడటానికి తాను సిద్ధమేనని ప్రకటించారు. డీజిల్ ధరలు పెరిగాయని కాంట్రాక్టర్లు చెప్తే వారికి వందల కోట్ల రుపాయల అంచనాలను పెంచి ఇచ్చిన సంఘటనలు అనేకం ఉన్నాయని, అలాగే రైతులకు నష్టం కలుగు తోందంటే వారికి ఇచ్చే పరిహారాన్ని పెంచడానికి కూడా ప్రభుత్వం ముందుకు రావాలని అనిరుధ్ రెడ్డి కోరారు. గతంలో పరిహారం పంపిణీ విషయంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికి రీ సర్వే చేస్తున్నారన్నారు. సర్వే పూర్తయి అవార్డు పాసైతేనే పరిహారం విషయంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని నిర్వాసితులు గుర్తించాలని కోరారు. ఉదండాపూర్ నిర్వాసితుల పక్షాన నిలబడి తాను చేస్తున్న పోరాటం కారణంగా తనకు మంచి పేరు వస్తుందనే ఈర్ష్యతో రాజకీయ లబ్ది కోసం కొంత మంది వారిని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అలాంటి వారి మాటలను నమ్మకూడదని హితవు చెప్పారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాతనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద నిర్వాసితులకు రూ. 42 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని గుర్తు చేశారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశం పూర్తిగా సానుకూల వాతావరణంలో జరిగిందన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ముందు వచ్చే వన్నీ మంచి రోజులేనని పేర్కొన్నారు. పునరావాసం పెంపునకు సంబంధించిన ఫైలు పరిశీలనలో ఉందని, దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇవ్వడంతో పాటుగా అధికారులకు పలు సూచనలు ఇచ్చారని, అధికారులు ఆప్రకారంగానే చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ విషయంలో నిర్వాసితులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని పేర్కొన్నారు.

నవతెలంగాణ
తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం ఫిబ్రవరి 17, 2025 www.navatelangana.com

వరి పొలంలో మొసలి పట్టివేత



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామం సమీపాన మోడల నరసింహ అనే రైతు వ్యవసాయ వరి పొలంలో బోరు ఆన్ చేయడానికి వెళ్లి, వరి పొలంలో చూడగా భారీ ముసలిని చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని గ్రామ యువకుడైన శివప్రసాద్ కు సమాచారం అందించారు. శివప్రసాద్ వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలో సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు, కృష్ణ సాగర్ కి సమాచారం ఇవ్వగా కృష్ణ సాగర్ తన బృందంతో వచ్చి ముసలి ఉన్న పొలం దగ్గరికి చేరుకొని ప్రాణాంతకమైన మొసలిని సహెూపితమైన ధైర్య సాహసాలు ప్రదర్శించి పెద్ద తాళ్ల సహాయంతో బంధించారు. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా హర్షధ్వనాలతో కృష్ణ సాగర్‌ని అభినందించారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ కృష్ణ సాగర్ లాంటివారు ఒక దిక్కు ఉద్యోగం నిర్వహిస్తూనే మరోపక్క ఎన్నో సామాజిక సేవలు చేస్తూ జిల్లా ప్రజల్ని కాపాడుతూ ఎన్నో సాహసాలు ప్రదర్శించడం ఇటు సామాజిక సేవలో వనపర్తి జిల్లా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని కృష్ణసాగర్‌కి గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చిలుక కుమార్ సాగర్, గోపాల్ యాదవ్ , దేవేందర్, గొబ్బూరి రాజు, సాగర్, పోలీస్ సిబ్బంది కర్ణాకర్ గౌడ్, కురుమయ్య, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొనసాగుతున్న హజరత్ షా రాజవల్లి ఉత్సవాలు

నవతెలంగాణ -ఆత్మకూరు.



అమరచింత మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కొన సాగుతున్న హజరత్ షా రాజవల్లి ఉత్సవాలు ఘనంగా కొనసాగు తున్నాయి.ఈ సందర్భంగా ఆదివారం ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజాసేన అధ్యక్షులు ఖాదర్ గోరి హాజరయ్యారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 2000 మందికి భోజన సదుపాయ ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం దర్గా ఉత్సవాలకు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు.తాను చేస్తున్న పనిలో ఆదాయంలో నా వంతు దర్గా పేరుపై గత 20 ఏళ్లుగా అన్నదానం కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే ఉత్సవాలకు సినీ ప్రముఖులతో కార్యక్రమాలతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరచింత పట్టణానికి చెందిన వికలాంగురాలుకి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు ఖాజా హుస్సేన్, ఎండి రఫీ, రఫీయేద్దీన్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా ఏరియా హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి గర్భిణికి రక్తదానం చేసిన జిల్లా యువశక్తి ఫౌండేషన్ మెంబర్ శ్రీకాంత్. వనపర్తి బ్లడ్ బ్యాంకులో బ్లడ్ నిల్వ లేకపోవడంతో స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ఆశ్రయించగా ఏ పాజిటివ్ రక్తాన్ని డొనేట్ చేసి మానవత్వాన్ని నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మానవ శరీరంలో మాత్రమే తయారయ్యే సహజ ప్రక్రియ కాబట్టి మనిషి ప్రాణాల్ని కాపాడాటానికి వచ్చేది ఈ రక్తదానమని, ఆరోగ్య వంతమైనటువంటి యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని, అవసరమైనటువంటి సమయాలలో స్పందించి నిండు ప్రాణాలను కాపాడాలని ఆయన అన్నారు.

ఎమ్మెల్యే కు గ్రామస్తుల కృతజ్ఞతలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్



రేవల్లి మండలం శానాయిపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గట్టు మల్లయ్య జాత రకు సరైన రహదారి లేక ఇబ్బందులకు గురవుతున్న సందర్భంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పందించారు.16 లక్షల నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించి నందుకు గాను శానాయిపల్లి, గౌరీ దేవ పల్లి, బండరావిపాకుల, గుడిపల్లి, నాగపూర్, రేవల్లి గ్రామస్తులు ఉమ్మడి మండలాల ఇంచార్జి సత్యశీలా రెడ్డి, వాడల పర్వతాలు, వనపర్తి శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబడిపల్లి లింగస్వామి, ఎత్తపు మురళి, ఆరె కంటి సిరి మల్లేష్, సవాయి ప్రశాంత్ ఉన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని పెంచి వర్గీకరణ చేయాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

ప్రస్తుతం ఉన్నటువంటి ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని పెంచి వర్గీకరణ చేయాలని మాల మహానాడు వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ .2014 నుండి 2024 వరకు ఎస్సీలలో విద్య, ఉద్యోగాలలో, ప్రభుత్వ స్కీములైనటువంటి దళిత బంధు, మూడు ఎకరాల భూమి, సబ్సిడీలు, రాజకీయ పదవులలో ఎవరు ఎక్కువ లబ్ధి పొందారో లెక్కలతో సహా బయటపెట్టాలని ఆయన అన్నారు. 2011 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్రకు చెందిన మాలలు కొంత మాలలు లబ్ధి పొందారని కానీ తెలంగాణలో మాలలు మాదిగల కన్నా వెనకబడ్డారని కాబట్టి రిజర్వేషన్ శాతాన్ని పెంచి పంజాబ్ రాష్ట్రంలో మాదిరిగా రెండు గ్రూపులుగా విభజించి సమానంగా కేటాయించాలన్నారు. తమిళనాడు తరహాలో ఉమ్మడి రిజర్వేషన్లను అలాగే ఉంచి రిజర్వేషన్ శాతాన్ని పెంచి అత్యంత వెనకబాటుకు గురైన వారికి కేటాయించాలని ఆయన కోరారు. గ్రూప్ వన్ లో అత్యధికంగా వెనుకబడిన కులాలకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించి, గ్రూప్2లో కొంత మెరుగైన మాలలకు 6శాతం రిజర్వేషన్లను కల్పించాలన్నారు. గ్రూప్ 3 లో మరింత మెరుగైన స్థితిలో ఉన్న మాదిగలను ఆరు శాతంగా రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. సుప్రీంకోర్టు కులాలవారీగా వర్గీకరణ చేయాలని ఎక్కడా చెప్పలేదని, మాలల మనోభావాలను పట్టించుకోకుండా మాలలకు నష్టం జరిగేలా వర్గీకరణ చేస్తే కాంగ్రెస్ మాలలను దూరం చేసుకోవడం తో పాటు తన గొయ్యి తామే తోవ్వుకునే పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి వస్తుందన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిన్నచూపు చూడకుండా అందరికీ ఆమోచితమైన న్యాయం కల్పించాలన్నారు. ఆయన వెంట బిజ్జా సహదేవ్, బూరుగుల నాగరాజు ,విజయ్, దేవరాజు, రమేష్, లెంకపల్లి శివ ఉన్నారు.

వివాహ వేడుకకు మాజీ జెడ్పీటీసీ హాజరు

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో పలువివాహ వేడుకలకు ఆదివారం మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మాజీ గ్రామ సర్పంచ్ చుక్క శివశంకర్,మండల యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,నాయకులు మనోజ్ కుమార్, భరత్ రెడ్డి, రాము తదితరులు ఉన్నారు.

కేసీఆర్ జన్మదిన ముందస్తు వేడుకలు

నవతెలంగాణ -వనపర్తి రూరల్



కేసీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా వనపర్తి మండల అధ్యక్షులు కే మాణిక్యం ఆధ్వర్యంలో పచ్చని వ్యవసాయ పొలాల మధ్య రైతులు కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పట్ల ఉన్న ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా రైతు భోగం వెంకటస్వామి మాట్లాడుతూ పదేండ్ల కాలంలో కేసీఆర్ పాలనలో కార్మికులు, కర్షకులు, రైతులు, విద్యార్థులు, మహిళలు చాలా సంతోషంగా గడిపారని ఆయన అన్నారు. కేసీఆర్ కు పచ్చని పంట పొలాలు అంటే ఇష్టమని, అందుకే ఆయన యొక్క జన్మదిన వేడుకలను పంట పొలాల్లో జరుపుకుంటున్నామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ హరిత బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ సువర్ణ శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, మాధవ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

దేశ సంపద అందరికీ సమానంగా ఉండాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- అభివృద్ధికోసం అలుపెరుగని పోరాటం చేస్తాం
- మండలంలో జాన్ వెస్లీకి ఘన స్వాగతం
- ఎరుపు ఎక్కినా మదనాపురం,అమరచింత పట్టణాలు







నవతెలంగాణ -ఆత్మకూరు

దేశ సంపద అందరికీ సమానంగా ఉండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ. అన్నారు.వనపర్తి జిల్లా పరిధిలోని అమరచింత పట్టణంలో ఆదివారం రాత్రి రాష్ట్ర సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజకీయాల కతీతంగా, కుల మాతయాత్రలకు అతీతంగా అందరూ ఘన స్వాగతం పలుకుతూ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేశారు.అనంతరం ప్రభుత్వ పాలకుల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి ఎస్ గోపి అధ్యక్షత వహించారు.అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ. దేశ సంపద అందరికీ సమానంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. దేశంలో సంపద అందరి చేతుల్లో లేదని కేవలం 200 మంది చేతుల్లోని 30 లక్షల కోట్ల ఆస్తులు కూడా పెట్టుకుని ఉన్నాయన్నారు. సంపద అందరి చేతిలో సమానంగా ఉంటే అప్పుడు పేదరికం అనేది ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం పెత్తందారులకు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని ఆయన పేర్కొన్నారు.కేవలం కొందరికి మాత్రం పెట్టుబడుల రూపంలో అంట కడుతుందని ఆయన తీయబడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కేశం నాగరాజు గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా సీనియర్ నాయకులు జబ్బార్, అమరచింత సీనియర్ నాయకులు మహిముద్, వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ప్రజల అభివృద్ధి కోసం అలుపెరుగని, పోరాటాలు చేస్తామని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.మదనాపురం మండల కేంద్రం మీదుగా పుట్టిన గడ్డ అమరచింతకు ఆదివారం నాడు వెళ్తున్న జాన్ వెస్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మండల కార్యదర్శి మ్యాతర్ల వెంకట్ రాములు,సీపీఎం నాయకులు,దళిత ప్రజలు,యువకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తాలు ఎరుపు రంగుల మయమయ్యాయి.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి.సాగర్,జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఉపాధ్యక్షులు నిక్సన్,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్ రాములు,నాయకులు కోటకొండ చెన్నయ్య,విష్ణు,వెంకటేష్,చిరంజీవి, మనివర్ధన్,చీర్ల ప్రసాద్, కేవీపీఎస్ నాయకులు మొగులన్న,నాగన్న,సుధాకర్, కార్మికులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

మదనాపురం : తెలంగాణ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి కొత్తకోట మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మదనపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్ జాన్ వెస్లీని శాలువాలతో సత్కరించారు.అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ,హమాలీ బిల్డింగ్ వర్కర్స్, గ్రామపంచాయతీ ఆర్పి, అంగన్వాడి,ఆశా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టాఅంజనేయులు, మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు వెంకటయ్య, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు కృపయ్య ,హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు నెల్లూరు కురుమన్న, వెంకటేష్, నర్సింలు , అంగన్వాడీ నాయకురాలు వెంకటేశ్వరమ్మ, వనజ, కుమారి, ఐకెపి ఆర్పి నాయకురాలు లావణ్య , ప్రశాంతి,ప్రసన్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రాష్ట్ర సీపీఐ(ఎం) కార్యదర్శి జాన్ వెస్లీ ఆదివారం సాయంత్రం ఆత్మకూరు పట్టణానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రధాన వీధిలో స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. పట్టణంలోని హోదా పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు అభిమానులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బాధ్యతలు నిర్వహించడం అంటే పేద ప్రజల కోసం, అణగారిన వారి కోసం, హక్కుల కోసం, కార్మికులు ,కర్షకులు, రైతులు వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం ఉద్యమాలు నిర్వహించడమేనని పేర్కొన్నారు. ఇటీవల పార్టీ నాపై బాధ్యత పెట్టడం నా వంతు కృషి చేస్తానని అందుకు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ రాజు, సీపీఐ నాయకులు రాబర్ట్ ,మోషె, నరసింహయ్య శెట్టి, లింగన్న, మైనార్టీ నాయకులు గైసుద్దిన్, కాజా పీరు, జురాల బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు జానకి రాములు, సోంబాబు, మాసన్న, కిషోర్, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





ఆర్భాటానికి హద్దులేదు.. నిర్మాణానికి నిధులేవి..?

- ఉప్పునుంతల మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు 26 ఎకరాలు గుర్తింపు
- నాలుగు నెలల క్రితం శంకుస్థాపన చేసిన ఎంపీ,ఎమ్మెల్యే
- ఇప్పటి వరకు నిధులలో జాప్యం
- కొడంగల్ కు ఇచ్చే ప్రధాన్యత అచ్చంపేట లేదా..?
- ప్రశ్నిస్తున్న ప్రతి పక్షాలు,ప్రజా సంఘాలు





ఫైల్ ఫోటోస్

నవతెలంగాణ-ఉప్పునుంతల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర వ్యాప్తంగా 105 నియోజకవర్గాల వ్యాప్తంగా నిర్మాణాలు చేపట్టి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ఉద్దేశంతో గత సంవత్సరం అక్టోబర్లో కొన్ని ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేశారు. అప్పటి నుండి నాలుగు నెలలు గడిచిన నేటికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడం గమనార్హం చాలా నియోజకవర్గాల్లో ప్రభుత్వ స్థలాలు కొంతమేర జాప్యం జరిగినా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మస్థల నియోజకవర్గమైన నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలోని రాయిచేడ్ గ్రామంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి 26 ఎకరాల్లో స్థలాన్ని ఎంపిక చేశారు. గత సంవత్సరం అక్టోబర్ 11న రాష్ట్రవ్యాప్త శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య మంత్రి పిలుపునివ్వడంతో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి నాగర్ కర్నూలు ఎంపీ మల్లురవి ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. కానీ నేటికి నిర్మాణ పనులకు నోచుకోలేదని ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘం నేతలు విమర్శిస్తున్నారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్భాటాలకు హద్దులు లేని హామీలను గుప్పిస్తున్నారు కానీ వాటిని నెరవేర్చడానికి నిధులేవని..? ప్రశ్నిస్తున్నారు. అయితే ఇదే విషయంపై మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రెండేళ్లలో నిర్మాణ పనులు పూర్తవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు అయితే ఇప్పటివరకు టెండర్ దారులను పిలువలేదని అందుకు సంబంధించిన నిధుల వివరాలు కూడా ప్రకటించలేదని ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు.

కొడంగల్, మధిర, హుజూర్నగర్ కు ఇచ్చే ప్రాధాన్యత అచ్చంపేటకు లేదా..

తెలంగాణ రాష్ట్రంలో 105 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు మంజూరు అయ్యాయి కానీ పనులు మాత్రం కొడంగల్ మధిర హుజూర్నగర్ నియోజకవర్గాల్లో మార్చ్ నుండి పనులు ప్రారంభిస్తున్నారని తెలిపారు. మరి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వస్థలం అచ్చంపేట నియోజకవర్గంలో కూడా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 26 ఎకరాల్లో భూమిని గుర్తించి ఎంపిక చేసి ఎంపీ ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేసి వదిలేశారు. కానీ నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలనిప్రతిపక్షాలు ప్రజా సంఘాలు నేతలు ప్రశ్నిస్తున్నారు. భూములు లేని నియోజకవర్గాల్లో జాప్యం జరగొచ్చు కానీ భూమి ఉన్నా కూడా పనులు ప్రారంభించకపోవటమేంటని అచ్చంపేట పై అభిమానం లేదా అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు నిధులు కేటాయించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే ఆ స్థలం మందుబాబులకు అడ్డాగా మారి బీరు సీసాలు దర్శనమిస్తున్నాయని పలువురు ఆరోపణలు వ్యక్తం చేశారు.

కానరాని సేంద్రియ ఎరువులు తయారీ

- చెత్త సేకరణతో కానరాని సేంద్రియ ఎరువులు తయారీ ఉత్తిదేనా ?
- 2022లో మాజీ సర్పంచ్లు హడావిడిగా సెరిగేషన్ షెడ్యూల్ నిర్మాణం
- ఇంటి నుంచి తడి పొడి చిత్త సేకరణ








నవతెలంగాణ -వీపనగండ్ల

చిన్నంబాయి మండలంలో 17 గ్రామపంచాయతీలో ఒక్కొక్క సిరిగేషన్ షెడ్డు కు 2 లక్షల 50 రూపాయలు నిధులు మంజూరు చేసి 2022 సంవత్సరంలో మాజీ సర్పంచ్లు హడావిడిగా సెరిగేషన్ షెడ్యూల్ నిర్మించి వదిలేశారు. షెడ్ దగ్గర టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాల్సి ఉన్న కొన్నిచోట్ల చేపట్టలేదు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి వేల రూపాయలు ఖర్చు చేసి రెండు చొప్పున చెత్త బుట్టలు పంపిణీ చేశారు తడి చెత్త పొడి చెత్త కోసం వేల రూపాయలు ఖర్చు చేశారు ఆ అలాగే రోజువారి గా ఇంటి నుంచి తడి పొడి చిత్త సేకరించినందుకు, రిక్షాలను, ట్రాక్టర్లను ఏర్పాటుచేసి వేరువేరుగా ఇవ్వాలని చేసిన ఫలితం కనిపించడం లేదు . తడి చెత్తతో సేంద్రీయ ఎరువు, తయారు చేసే విధంగా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పూర్తిస్థాయిలో సేకరిం చడంతో సేంద్రియ ఎరువు తయారు చేయడంలో అధికారులు ప్రజాప్రతినిధులు వైఫల్యం చెందారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ లు కూడా పూర్తిస్థాయిలో రూపుదిద్దుకోకపోవడంతో తడి పొడి చెత్తను ఒకేచోట కుప్పలుగా పారబోయిస్తున్నారు ప్రణాళిక లేకుండా నిధులు వెచ్చించి చెత్త బుట్టలు పంపిణీ చేశారు తప్ప స్వచ్ఛ లక్ష్యానికి దోహదపడడం లేదనేది కళ్ళ ముందట కనిపిస్తుంది అని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు చెత్త సేకరణ కోసం ఆయా గ్రామ పంచాయతీ కార్మికులు విడతలలో విధులు నిర్వహిస్తూ, డ్రైనేజీలు, రహదారులు శుభ్రం చేయడం గ్రామపంచాయతీ పార్కులలో పనిచేస్తున్నారు. వారి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలిస్తుంటారు పొడి చెత్త నుంచి ప్లాస్టిక్ గాజు సీసాలు ఇనుప సువాళ్లు సేకరించి ఏర్పాటుచేసిన వనరుల సేకరణ కేంద్రంలో విక్రయించి కార్మికులు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.చెత్తను ఇష్టం సారంగా డ దుర్వాసన వస్తుందని డంపింగ్ యార్డ్ లో ఉన్నచోట చుట్టుపక్కల రైతులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు తడి, పొడి చెత్త సేకరణ పై గ్రామపంచాయతీలో ప్రజలకు అధికారులు అవగాహన కల్పించకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది విఫలమైతున్నారని ఆరోపణలు ఏపిస్తున్నాయి. ఒక గ్రామ పంచాయతీకి జనాభా బట్టి కార్మికులను నాలుగు ఐదు మందిని తీసుకోవడంతో వారికి పని భారం ఎక్కువై సరిగా విధులు నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి, పారిశుద్ధ్య కార్మికులు కాకుండా, చెత్త సేకరించిన అదనపు కార్మికులను తీసుకొని సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని ఆ గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు ప్రతి గ్రామంలో హరితహారం నిర్వాణ కోసం వాచర్ తీసుకొని పని చేయించడం జరుగుతుంది. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలను డంపింగ్ యార్డ్ దగ్గర సేకరించిన తడి చెత్తతో ఎరువు ల ను తయారు చేసేందుకు కూలీలకు శిక్షణలచ్చి ఉపాధి కల్పిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామపంచాయతీలో తడి పొడి చెత్త సేకరణ పై సిబ్బంది దృష్టి సారించకపోవడంతో గ్రామపంచాయతీ ఆదాయానికి ఎండి పడడమే కాక సేకరించిన చెత్త వృథా అవుతుంది. గత రెండేళ్ల కిందట లక్షల రూపాయలు వెచ్చించి సె రిగేషన్ నిర్మించారు ట్రాక్టర్ ద్వారా విధుల గుండా సేకరించిన చెత్తను సెరిగేషన్ షెడ్‌లో ఉంచి సేంద్రీయ ఎరువులు తయారుచేసే లక్ష్యాన్ని గత ప్రభుత్వం దిశ నిర్దేశించింది.

త్వరలో చేపడతాం



గ్రామాలలో డంపింగ్ యార్డ్ దగ్గర సేకరించిన తడి పొడి చెత్తను వేరు చేయడం లేదు. సేంద్రియ ఎరువు తయారు చేయడం కూడా చేపట్టడం లేదని త్వరలో పంచాయతీ కార్మి కార్యదర్శులకు ఆదేశాలిచ్చి సేంద్రియ ఎరువు తయారుచేసి ఆదాయం సమకూరి విధంగా చర్యలు చేపడతాం.

ఎంపీడీవో రమణారావు, చిన్నంబాయి


కూలీలకు ఉపాధి కల్పిస్తే మేలు



ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన సెరిగేషన్ షెడ్డులో గ్రామ పంచాయతీ కార్మికుల మాదిరిగానే ఉపాధి కూలీల ను నియమించి ఎరువుల తయారీకి అవకాశం కల్పిస్తే, ప్రతి గ్రామంలో కూలీలకు ఉపాధి కల్పించడం ద్వారా మేలు కలుగుతుంది

దేవమ్మ ,చిన్నంభావి

ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు



గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం ప్రతి గ్రామ పంచాయతీకి లక్షల ఖర్చు పెట్టి సెరిగేషన్ షెడ్డును నిర్మించింది. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టాలు పంపిణీ చేసి ,ట్రాక్టర్ ద్వారా చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించి చెత్తను అంటించడం వలన పర్యావరణ కాలుష్యం అవుతుంది. చెత్తను అంటించకుండా ఎరువులు తయారు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు .

వెంకటేష్ ,
వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిన్నంబాయి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | ఫిబ్రవరి 17, 2025 | www.navatelangana.com

'బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి'



నవతెలంగాణ - వంగూరు

ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బి.బాలస్వామి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ సిహెచ్. శ్రీనివాసులు రిలే దీక్షలకు హాజరై బాధితులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు కోల్పోయి దీనస్థితిలో ఉంటున్న ప్రభుత్వ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ఈ నెల 4వ తేదీన ఇళ్లను ప్రభుత్వం నేలమట్టం చేసి చేతులు దులుపుకున్నది. కానీ 29మంది కుటుంబాలు ఎక్కడ ఉన్నారు. ఎలా జీవిస్తున్నారు అనేది మరిచిపోయి కనీసం పునరావాసం కల్పించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడం వలన బాధితులు నిలయ దీక్షలకు పూనుకోవడం జరిగిందన్నారు. ఈరోజుతో ఆరవ రోజుకు చేరినా, ప్రభుత్వ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ ఇల్లు కోల్పోయిన బాధితుల వైపు కన్నెత్తి చూడకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించని ఎడల సోమవారం చారగొండ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని తెలిపారు. అదేవిధంగా దశలవారీగా పెద్ద ఎత్తున ప్రజాసంఘాలను, సామాజిక సంఘాలను ఈ పోరాటానికి కలిసొచ్చే వారితో కలుపుకొని కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇచ్చేవరకు, రూ.50 లక్షల వరకు పరిహారం పెంచేదాకా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు సుమతమ్మ, గుండె బాలయ్య, జెల్ల అలివేల, సండూరు చిట్టెమ్మ, గ్యారలాలమ్మ, అనసూయమ్మ, గుండె కృష్ణయ్య, బొల్లంపల్లి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలించిన ఏపీవో



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని రాతాపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న నర్సరీని అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేష్ పరిశీలించారు. గ్రామానికి సరిపడు ఓం స్టీమ్డ్ పండ్ల మొక్కలను పెంచాలని ఆయన సూచించారు. అదేవిధంగా గ్రామంలో 30మంది కూలీలకు సరిపడ పనులను చేపట్టారు. ఆయన వెంట ఆంజనేయులు వన సేవకుడు ఉన్నారు.

సగర శంఖారావానికి తరలిన సగర సంఘం నాయకులు



నవతెలంగాణ - తెలకపల్లి

నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించే సగర శంఖారావం బహిరంగ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో సగర సంఘం నాయకులు, కులస్తులు తరలి వెళ్లినట్లు సగర సంఘం మండల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సగరుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. మండల కేంద్రం నుంచి, పరిసర గ్రామాల నుంచి ర్యాలీ నిర్వహించి అత్యధిక సంఖ్యలో సగర సంఘం సభ్యులు, కులస్తులు తరలి వెళ్లినట్లు వారు తెలిపారు.

శతాధిక వృద్ధురాలు మృతి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రానికి చెందిన దానం కాశమ్మ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. దాదాపు 106 ఏళ్లు ఉన్న ఆమె ఇటీవల వరకు ఆరోగ్యంగా ఉన్నారు. గత రెండు రోజుల అస్వస్థతకు గురైన ఆమె మృతి చెందారు. ఆమె దాదాపు స్వాతంత్ర ఉద్యమానికి ముందు నుంచి గ్రామానికి సంబంధించిన విషయాలు ఆమె అందరికీ చెప్తూ ఉండేది. ఆమె ఆరోగ్యంగా జీవించి మృతి చెందడంపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆమెకు నలుగురు కొడుకులు, ఒక్క కూతురు, 7 మంది మనవాళ్లు, 13 మంది మనవరాళ్లు వున్నారు.

మైసమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసి ప్రతి ఆదివారం ప్రజలను ఆదుకొంటూ ప్రజలకు కొంగుబంగారంగా పేరు పొందిన నాయినోనిపల్లి మైసమ్మ దేవతను ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు యాదవ్, ఆలయా ఇన్చార్జి ఈవో రాజేశ్వర శర్మ స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ సిబ్బంది, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ దశరథం, జటప్ప, కంద మల్లికార్జున్, సుపదాసు, అనిల్, హరికృష్ణ, విష్ణుయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్ కుటుంబ సభ్యులకు టీఎస్ యూటీఎఫ్ నాయకులు పరామర్శ



నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గనమోని కౌశిక్ అనే విద్యార్థి ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు వారి ఇంటి వద్దకు వెళ్లి కౌశిక్‌కు సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ గనమోని కౌశిక్ పాఠశాల నుంచి మధ్యాహ్న భోజనానికి ఇంటికి వెళ్లి ఇంట్లోనే శవమై ఉన్నాడని, కుటుంబ సభ్యులు తెలిపిన వివారాల ప్రకారం మరణానికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని, కౌశిక్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి బి.నారాయణ, జిల్లా కార్యదర్శులు కె.శంకర్, పి.మహేష్ బాబు, జన విజ్ఞాన వేదిక డివిజన్ అధ్యక్షులు ఎండి.మహమూద్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎండి.రబ్బాని పాషా, టీఎస్ యూటీఎఫ్ కొల్లాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వేణుమాధవ్ గౌడ్, సి.కురుమయ్య, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు కుమారస్వామి, వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకే ప్రజా ప్రభుత్వం మొగ్గు

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి



నవతెలంగాణ-కోడేరు

విద్యకే ప్రజా ప్రభుత్వం మొగ్గు చూపుతుందని, ప్రతి మండలంలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. అదేవిధంగా కోడేరు మండల కేంద్రంలో కూడా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు మరియు అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ప్రజలతో మమేకమై పలు అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రజలను అడిగి తెలుసుకుని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రజలను అడిగి తెలుసుకుని ప్రజలతో మాటామంతి నిర్వహించారు. ప్రజలు ఎవరూ కూడా అధైర్యపడవద్దని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి ప్రజా ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసినప్పటికీ ప్రజా ప్రభుత్వం ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు అడుగులు వేస్తుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తుండడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ నిర్మాణం పూర్తయిన టాయిలెట్స్‌ను మంత్రి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హళ్లి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో నిర్మించే డార్మెంటరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అదనపు తరగతి గదులు లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని మంత్రి దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన తొందర్లోనే గురుకుల పాఠశాలకు రూ.50 లక్షల నిధులతో కొత్త అదనపు గదులు నిర్మాణాలకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రజా ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి అక్కడ నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడి ముచ్చటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, కాంగ్రెస్ నాయకుడు నక్క వేణుగోపాల్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లాలో పది పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులు సన్నద్ధం కావాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పరీక్షలు వస్తున్నాయంటేనే విద్యార్థుల్లో ఏదో భయాందోళన ఉంటుందని, విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ముందు నుంచే ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవడం వల్ల ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడంతో పాటు మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవడానికి వీలుంటుందన్నారు. ఈ దిశగా కలెక్టర్, డీఈఓ రమేష్ కుమార్ జిల్లావ్యాప్తంగా పలు ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో చర్చించి ఉత్తీర్ణత శాతం పెంచేలా ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించాలనే అంశాలపై సమీక్షా సమావేశాలను నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహన్నిస్తూ సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు దిశ నిర్దేశం చేస్తున్నారు. కలెక్టర్ పాఠశాలల సందర్శన సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో 10/10 సాధించిన విద్యార్థులకు మొబైల్ ఫోన్లను అందజేస్తానని కలెక్టర్ సైతం విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల్లో నెలకొన్న సమస్యలు, భయాందోళనలు పోగొట్టేలా పలు అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపుతున్నారు. తల్లిదండ్రులతో సమావేశం ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల బాధ్యతను విద్యార్థులకు ఇంటి వద్ద చదివేందుకు వాతావరణం కల్పించాలని వారికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాయంత్రం వేళలో వివిధ రకాల వేరుసెనగ పప్పు దినుసులతో కూడిన బలవర్ధకమైన స్నాక్స్‌ను అందజేయడంతో విద్యార్థులు వందశాతం లక్ష్యం ఛేదించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు టీశాట్, డిజిటల్ మాధ్యమాల్లో టీశాట్, డిజిటల్ మాధ్యమాల ద్వారా పరీక్షలపై అవగాహన కల్పిస్తూ సందేహాలను నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులు సమయపాలన, ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సిద్ధమయ్యేలా చేయడం, పరీక్షలంటే భయపడటం కాకుండా, బాగా చదివిన వాళ్లు, తప్పనిసరిగా బాగానే రాస్తారని, విద్యార్థులందరూ విజయం సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు అవగాహన, ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ప్రతిరోజు జిల్లాలోని ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ 100శాతం ఉత్తీర్ణతపై దిశానిర్దేశం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు డీఈవో కాంప్లెక్స్ సమావేశాలు, పాఠశాలలను సందర్శిస్తూ పదో తరగతి విద్యార్థులతో తరచూ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం, సత్ఫలితాలను పొందేలా పక్కాప్రణాళికలు అమలు చేస్తున్నారు. రోజువారీగా మాదిరి పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు వార్షిక పరీక్షలకు సంసిద్ధం అవుతున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నారు. మార్చి 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 21 నుంచి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. వందశాతం ఫలితాల సాధనకు కార్యక్రమాలు విద్యా సంవత్సరం ఆరంభం నుంచే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జనవరి నెలాఖరు వరకు సిలబస్ పూర్తి చేశారు. సెప్టెంబర్ 10వ తేదీ నుంచి ప్రత్యేక తరగతులతో వ్యక్తిగత శ్రద్ధ వహించి మార్గదర్శనం చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ, నిత్యం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4:15 గంటల నుంచి 5:15 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. స్థాయిల వారీగా విద్యార్థులను సమూహాలుగా విభజించి, రోజువారి లక్ష్యాలతో బోధించాలని, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులను దత్తత తీసుకొని నిత్యం తల్లిదండ్రులకు ఫోన్‌చేసి విద్యార్థులు చదివేలా బాధ్యత తీసుకోవాలని, ప్రత్యేక తరగతుల నిర్వహణ ద్వారా ప్రతి రోజూ సాయంత్రం ప్రత్యేక తరగతిలో విషయాన్ని వివరించడం, అవగాహన కల్పించడం, మరుసటి రోజు ఉదయాన్నే స్లిప్ టెస్ట్ నిర్వహించి మూల్యాంకనం చేసి విద్యార్థుల తప్పులను సరిదిద్దాలని సూచిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

మెరుగైన సాధనే లక్ష్యం..

గతంలో పాఠ్యాంశాలను బోధించనప్పటికీ ప్రత్యేక తరగతులు నిర్వహించడం వల్ల పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులకు వివరిస్తూనే లక్ష్య సాధనకు అడుగులు వేస్తున్నారు. దీంతో పరీక్షలకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామనే మాటతో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తామని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వివరిస్తూ ఉపాధ్యాయులు బోధిస్తూ అలాగే పరీక్ష పేపర్లు ఏ విధంగా వస్తాయో, ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులను చెబుతూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు పాఠశాలలో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పరీక్షలకు హాజరయ్యే వివరిస్తున్నారు.

సబ్జెక్టుల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నాం..

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలని బోధిస్తున్నాం. అలాగే పరీక్ష పేపర్లు ఏ విధంగా వస్తాయో, ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులను చెబుతూనే ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పరీక్షలపైన భయాన్ని పోగొట్టి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా హాజరు కావాలో వివరిస్తూనే, సబ్జెక్టుల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించి, పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులతో కృషి చేస్తున్నాం.

– యస్.కే.స్టెల్లా, ఆంగ్ల ఉపాధ్యాయురాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మన్ననూర్.

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం..



పరీక్షా పత్రాలను అవగాహన చేసుకొని ప్రణాళికాబద్ధంగా చదవాలి. చదివిన విషయాలను రివిజన్ చేసుకోవాలి. ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పదో తరగతి పరీక్షలో సబ్జెక్టుకు 80 మార్కులకు ఒకే పేపర్ నిర్వహించడం జరుగుతుంది.ఇప్పటికే నిర్వహించిన మాది రి పరీక్షా పత్రాలను అధ్యయనం చేస్తూ ప్రణాళికబద్ధంగా విద్యార్థులు సిద్ధం కావాలి. సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి వందశాతం ఫలితాలు సాధించాలి. శ్రమనే ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుంది.

– రమేష్‌కుమార్, జిల్లా విద్యాధికారి, నాగర్‌కర్నూల్.

పేద విద్యార్థుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్



నవతెలంగాణ-బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి పేద విద్యార్థులకు కంప్యూటర్ నేర్పాలని ఉద్దేశంతో మహాత్మ జ్యోతి రావు పూలే కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ పచ్చిపాల సుబ్బయ్య తను అనుభవించిన కష్టాలను దృష్టిలో పెట్టుకొని పేద విద్యార్థుల కోసం నా వంతు సహాయంగా ఈ సమాజం లో కంప్యూటర్ మయం జరుగుతున్న సందర్భంలో నా వంతుగా పేద విద్యార్థులకు, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు సహాయంగా ఉచితంగా కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ మార్చి-2024లో స్థాపించి నేటికీ 67 మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్‌ను నేర్పించి అందులో కొంతమంది తమ జీవితాలను ఆర్థికంగా నిలదొక్కునే విధంగా ఉంటూ నేడు షాపింగ్ మాల్‌లో, నేషనల్ మార్ట్‌లో అదేవిధంగా హైదరాబాద్ లాంటి నగరంలో ఉద్యోగాలు చేస్తూ తమ జీవితాలను మెరుగుపరుచుకునే విధంగా ఉంటున్నామని మేము నేర్చుకున్న విద్యకు అదేవిధంగా మహాత్మ జ్యోతి రావు పూలే కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్‌కు జీవితాంతం రుణపడి ఉంటా మని,అదేవిధంగా మాలాంటి పేద విద్యార్థులకు ఉచితంగా ఈ ఇన్స్టిషన్ లో పీజీడీసీఏ, డాటా ఎంట్రీ కంప్యూటర్ కోడ్ లాంటి కోర్సులను ఉచితం గా 45 నుంచి రెండు నెలల వ్యవధిలో నేర్పించే విధంగా మా ప్రయత్నం చేస్తున్నాం. ఇక్కడ ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా పేద విద్యార్థుల కోసం మా సంస్థ పనిచేస్తున్నట్లు ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ పచ్చిపాల సుబ్బ య్య తెలిపారు. ఈ సంస్థలో కంప్యూటర్ నేర్చుకున్న విద్యార్థులు నేడు అనేక రంగాలలో ఉద్యోగాలు చేస్తూ తమ జీవితాలను వెలుగులోకి తీసు కొచ్చే విధంగా ఉంటున్నట్లు, అదేవిధంగా వారి ఆర్థిక కుటుంబాలకు చేదోడు వాదోడుగా కుటుంబానికి అండగా ఉంటున్నారని యాజమాన్యం తెలియజేస్తుంది.



ఈ ఇన్స్టిషన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి గోపాల్‌పేట, మహబూబ్‌నగర్, వనపర్తి, పెద్దకొత్తపల్లి సుదూర ప్రాంతాల ఉచిత బసు సౌకర్యం ఉండడం వల్ల అనేకమంది పేద విద్యార్థులు ఇక్కడికి వచ్చి కంప్యూటర్ నేర్చుకోవడం జరుగుతుంది.ఈ శిక్షణ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది. ఇందులో బ్యాచిలవైజుగా ఒక బ్యాచ్ గంటసేపు శిక్షణ ఇస్తున్నట్లు యాజమాన్యం తెలుపుతుంది. ఈ సంస్థ ఎలాంటి ఆదాయ మార్గాలు లేకుండా పేద విద్యార్థుల కోసం తమ ఇన్స్టిట్యూషన్ పనిచేస్తుందని ఎందుకంటే ఈ సమాజంలో అనేకమంది విద్యకు దూరంగా ఉంటూ జీవిస్తున్న సందర్భంలో యాజమాన్యం గుర్తించి సమాజం కోసం తాను కొంత మేరకు సహాయం చేయాలనే ఉద్దేశంతో మహాత్మ జ్యోతిరావు పూలే ట్రస్టు ద్వారా ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దీనిద్వారా అనేకమంది పేద విద్యా ర్థులు మాతో శిక్షణ పొంది వివిధ రంగాలలో బాగుపడుతున్నట్లు వారు తెలియజేశారు. ఇది నా కుటుంబమే బాగుపడితే సరిపోదనే ఉద్దేశంతో సమాజ కుటుంబం బాగుపడాలని ఉద్దేశంతో నెలకొల్పిన సంస్థ అని ట్రస్ట్ ఫౌండర్ పచ్చిపాల సుబ్బయ్య తన భవని తెలియపరిచారు.

కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు..



నేను ప్రస్తుతం డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం తెలుసుకొని గత 45 నుంచి ఇక్కడ శిక్షణ తీసుకుంటున్నా. నేను మా కోచ్ ద్వారా అనేక విషయాలను నేర్చుకున్నా. ప్రస్తుతం నేను గతంలో కంప్యూటర్ అవగాహన లేకపోయినా ఈ శిక్షణ ద్వారా నాకు కంప్యూటర్ అవగాహన ఏర్పడడంతో చాలా విషయాలు నేర్చుకున్నా. నేను ఇప్పుడు ఎక్కడైనా పనిచేయ డానికి సిద్ధంగా ఉన్నాను. ఇది మా కంప్యూటర్ టీచర్ దేవిక ఆశీర్వాదం తో నాకు ఈ అవకాశం వచ్చినందుకు మహాత్మ జ్యోతిరావు పూలే కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ ప్రత్యేక ధన్యవాదాలు.

– వట్టెం కీర్తి, గుడ్ల నర్వ, బిజినపల్లి మండలం.

నా కుటుంబానికి చేదోడుగా ఉంటున్నా..



నేను మహాత్మ జ్యోతిరావు పూలే కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొంది నేడు ఉద్యోగం చేస్తూ నా కుటుంబానికి చేదోడుగా ఉంటున్నా.

నేను ఈ ఇన్స్టిట్యూషన్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. మాలాంటి పేద విద్యార్థు లకు ఈ కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ ఎంతో దోహదపడు తుంది. అదేవిధంగా పేద విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా నేర్పుతు న్న విద్య సంస్థకు ఎంతో రుణపడి ఉంటాను.

–మోహన్ కృష్ణ, పోతిరెడ్డిపల్లి గ్రామం, తిమ్మాజిపేట మండలం.

నా కాళ్ల మీద నేను నిలబడుతూ మా కుటుంబానికి అండగా ఉన్నా..



మహాత్మ జ్యోతిరావు పూలే కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్‌లో ఉచిత కంప్యూటర్ నేర్చుకోవడం వల్ల నేను ఈరోజు నా కాళ్ల మీద నేను నిలబడుతూ మా కుటుంబానికి ఆర్థికంగా సహాయపడుతున్నా. దీనికి కారణం మహాత్మ జ్యోతిరావు పూలే ఇన్స్టిట్యూషన్‌కి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను.

– పి.కావేరి, బిజినపల్లి మండలం.

పేద విద్యార్థుల జీవితాలలో వెలుగును చూస్తున్నా..



మహాత్మ జ్యోతిరావు పూలే కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్‌లో నేను కంప్యూటర్ శిక్షకురాలుగా పనిచేస్తున్నాను. ఇక్కడ అనేకమంది పేద విద్యార్థులు వచ్చి శిక్షణ తీసుకుంటూ అనేక సంస్థలు ఉద్యోగాలలో ఉపాధి పొందుతునట్లు నాతోటి నేర్చుకున్న విద్యార్థులు చెప్పడంతో నేను చాలా సంతోషంగా ఉంది. అదేవిధం గా ఈ శిక్షణ పేద విద్యార్థులు, అదేవిధంగా తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబాలు చదువుకోవడానికి ఆర్థిక పరిస్థితులు బాగాలేని కుటుంబాలకు మా సంస్థ ద్వారా కంప్యూటర్ విద్యను అందించే విధంగా ఉంటుంది. నేను కూడా గతంలో ఇలాంటి విద్యకు దూరంగా ఉంటూ డిప్లమా ఈసీ కోర్సు చేసి నేను అనేక మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ వారి జీవితాలలో వెలుగును చూస్తున్న అందుకు నా జీవితం ధన్యమైంది. నేను ఎంతోమంది పేద విద్యార్థు లకు ఉచితంగా నా జ్ఞానాన్ని అందించడానికి ఎల్లవేళలా ముందు ఉంటాను. మా ఇన్స్టిట్యూషన్‌లో ఎప్పుడు పేద విద్యార్థులకు అండగా ఉంటుంది. ఈ సమాజంలో చదువు కంటే కంప్యూటర్ విద్య చాలా ముఖ్యం. మీకు నేను ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి ఎల్లవేళలా ఉంటాను.

– దేవిక, కంప్యూటర్ శిక్షకురాలు, బిజినపల్లి మండలం

పేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విజ్ఞానం అందించాలనే..



ఈ జిల్లాలో అనేక మంది పేద విద్యార్థులు చదువుకు దూరంగా ఉంటూ జీవిస్తున్న సందర్భంలో నా మనసులో ఒక ఆలోచన రావడంతో ఈ పేద విద్యార్థులకు చదువుతోపాటు కంప్యూటర్ చదువును అందించాలని ఉద్దేశంతో నేను మహాత్మ జ్యోతిరావు పూలే ట్రస్ట్ ఇన్స్టిట్యూషన్ మార్చి-2024లో స్థాపించి నేటికీ ఆరు బ్యాచులతో 67 మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తూ ఎలాంటి రుసుము లేకుండా పేద విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నా. ఇది నా సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన సంస్థ సమాజం పచ్చగా ఉండాలని అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఆలోచన విధానంతో ఈ సంస్థ నడుస్తుంది. ఇది నేటి సమాజానికి ఒక దిక్సూచిగా ఉండాలి. ఎలాంటి ధనాపేక్షకు చోటు లేకుండా నడిపే విధంగా ఉంటుంది. స్వచ్ఛందంగా నడుస్తున్న సంస్థగా నేటి సమాజానికి ఒక మార్గదర్శకగా ఉంటుంది. ఈ సంస్థ ఏర్పాటు కోసం మా కుటుంబ సభ్యులు పచ్చిపాల సుదర్శన్, సువర్ణ, బాలయ్య, హనుమంతు ఎంతో కృషి చేశారు.

– పచ్చిపాల సుబ్బయ్య, మహాత్మ జ్యోతిరావు పూలే కంప్యూటర్ ట్రస్ట్ ఫౌండర్.

శరీర దారుఢ్యానికి కరాటే అవసరం

• భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్‌రెడ్డి





నవతెలంగాణ - నారాయణపేట

శరీర దారుఢ్యానికి, మానసిక వికాసానికి కరాటే ఎంతగానో దోహద పడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. డ్రాగన్ షోటేకాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్.గార్డెన్స్‌లో ఆదివారం 24వ నేషనల్ కరాటే అండ్ కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్ 2025 పేరిట కరాటే పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి హాజరై పోటీల్లో ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులకు షీల్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరూ కరాటే శిక్షణ పొందాలని సూచించారు. అంతకుముందు కరాటే విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కే.రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించి షీల్డును బహూకరించారు. ఈ కార్యక్రమంలో డ్రాగన్ షోటకాన్ కరాటే డు స్పోర్ట్స్ నిర్వాహకులు సలాం ఉమరుద్దీన్, సలీం, అమరేష్, కరాటే మాస్టర్ తిమ్మప్ప, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, వెంకటరావు, నర్సింహులు, కృష్ణ, నగరి నాగురావు, వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది మంది కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ - గట్టు

మండలంలోని వాయిలకుంట తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయనకు ఘనంగా ఆహ్వానించిన గ్రామంలోని బంజార సోదరులు సంప్రదాయ వస్త్రాలను తొడిగించి సంప్రదాయ బద్ధంగా నృత్యలను ప్రద ర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజార సోదరులకు ముం దుగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభా కాంక్షలు తెలిపారు. బంజార సమాజపు ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్ అని బంజారాలకు అహింస సిద్ధాంతన్ని నేర్పిన మహాత్ముడని కొనియాడారు. సమా జానికి దూరంగా ఉంటూ పరిశుభ్రతను స్వచ్ఛతను అలవాటు చేసిన మహా యోగి సేవాలాల్ మహారాజ్ అని, సేవాలాల్ మహారాజ్ ప్రజల ముఢ విశ్వాసలైన జంతుబలికి వ్యతిరేకంగా పోరాడరని, సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, ఆలూర్ మాజీ ఎంపీటీసీ ఆనంద్ కుమార్, సీనియర్ నాయకులు రామయ్య శెట్టి బంజారా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఓబ్లాపూర్ గ్రామం నుంచి ఆదివారం శివ స్వాములు శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరుతూ మండల కేంద్రంలోని మూకీ బసవన్న దేవాలయం వద్ద శివ స్వాములకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్, దాసరి మధు పగిడిమరి గ్రామ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అలీమ్, అంజప్ప , తిప్రస్‌పల్లి , రామకృష్ణ , లక్ష్మీపల్లి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

• ఏఎస్ఐ (శిక్షణ) అంజీలయ్య



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలో ఏఎస్ఐ అంజీ లయ్య ఆధ్వర్యంలో అదివారం పోలీ సులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహి ంచారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 6 డ్రకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఏఎస్ఐ ఆంజి లయ్య (శిక్షణ) మాట్లాడుతూ వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడప రాదని, వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానాతో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగు తుందని, దాంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాల మేరకు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు డా. కురువ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని ఈ సందర్భంగా కురువ విజయ్ కుమార్ కోరారు. తెలంగాణ రాష్ట్రం, దేశంతో పాటు సమస్త భూగోళాన్ని నివాసయోగంగా మార్చాలనే సంక ల్పంతో మాజీ పార్లమెంట్ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, గ్రీన్ ఇండియా చాలెంజ్ నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి, నాటిన మొక్కతో సెల్ఫీ దిగి 9000365000 నెంబర్‌కు వాట్సప్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ గద్వాల నియోజకవర్గం ఇన్‌చార్జీ భీమన్న, మల్దకల్ రామ్ కుమార్, మల్దకల్, రాము, రామనర్సింలు, తిమ్మప్ప, నీలిపల్లి నర్సింహ, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

నిధులు నిల్.. సమస్యలు ఫుల్ ..?

• ఇబ్బందుల్లో గ్రామస్తులు
• పట్టించుకోని అధికారులు, పాలకులు

నవ తెలంగాణ - ఊట్కూర్

సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తున్నారు. దీంతో మండలంలోని గ్రామ పంచాయతీలలో పలు సమస్యలు తిష్టవేశాయి. దీనికి తోడు నిధుల లేమితో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి దాపురించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధుల పదవీకాలం ఫిబ్రవరి 1న ముగిసి సంవత్సరం పూర్తయింది. అప్పటి నుంచి గ్రామాలలో ప్రత్యేక పాలన కొనసాగుతుంది. గ్రామాలలో అభివృద్ధి మాత్రం అంతంతమాత్రమేనని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. మరోపక్క కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సకాలంలో రాకపోవడంతో పంచా యతీ కార్య దర్శులు అభివృద్ధి పనులు చేయడానికి తలకు మించిన భారంగా మారుతుందని మండలంలోని గ్రా మాల పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో జరిగే గ్రామసభలలో గ్రామంలో కావాల్సిన ప్రధాన సమస్య లను చర్చించి వాటి పరిష్కారం కోసం రికార్డులలో నమోదు చేసుకుంటున్నారు. రికార్డులలో సమస్యలు నమోదు చేసుకుంటున్నారు. కానీ సమస్య మాత్రం పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోగా రికార్డులలోనే నమోదుకే పరిమితమవుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో ప్రధాన సమస్యల పరిష్కారం కావాలంటే నిధులు అవసరం ఎంతైన ఉంది. నిధులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలుస్తోంది. గ్రామ పంచాయతీ ఖజానా ఖాళీగా ఉండడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో వెనుకబడిపోతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పనులు చేయడానికి నిధులు లేకపోవడంతో ఉన్నపాటి నిధులతో సర్దుకుని పోయే పరిస్థితి గ్రామాల్లో నెలకొన్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి పనులు చేయాలన్నా డబ్బుతో కూడుకున్న పనులు ఉండడంతో చేసేదేమీ లేక నిధులు కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొంది . మరో పక్క గ్రామాలలో కొంత మేరకు అభివృద్ధి పనులు చేసిన వా టికి చేసిన పనికి సమానంగా గ్రామ పంచాయతీ నిధులు లేకపోవడంతో మరోపక్క దాదాపు గత నాలుగు నెలల నుంచి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాకపోవడంతో మండలంలోని 23 గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు సొంతంగా చేతి డబ్బులు ఖర్చు చేసి గ్రామాల్లో కొంతవరకు అభివృద్ధి పనులు చేసి నెలలవుతున్న బిల్స్ అందకపోవటంతో పంచాయతీ కార్యదర్శులకు ఇబ్బందికరంగా మారింది. ఒక్కొక్క గ్రామపంచాయతీలో 40 వేల నుంచి లక్షకు పై చీలుకు పనులు చేసిన బిల్లులు రావాల్సింది ఉందని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. చేసిన పనులకు బిల్లులు ఎస్ టి ఓ లో జమ చేసి నెలలవుతున్న బిల్లులు మంజూరు కాక చేతికి డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని పలువురు పేర్కొంటున్నారు.



గ్రామాభివృద్ధి చేసేది ఎలా..?

గ్రామ పంచాయతీలలో నిధులు లేకపోవడంతో అభివృద్ధి ఎలా చేయాలో తెలియక పంచాయతీ కార్య దర్శులకు తలలు పట్టుకునే పరిస్థితి ఎదురవుతోంది. గ్రామాలలో పన్నుల రూపంలో జమ చేసి డబ్బు తీసుకోవడానికి చెక్కులు పాస్ కావాలంటే నెలలో తరబడి వేచి చూసే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో ఎలా అభివృద్ధి పర్చాలో తెలియక సతమతమవుతున్నట్లు సమాచారం.

పోలీస్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీ

• ఎస్పీ యోగేష్ గౌతమ్

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా జరగకుండా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపులలో, అను మానంగా ఉన్న పంట పొలాల్లో, కొరియర్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరు గుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ కానిస్టేబుల్ శ్యామప్ప, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.





పలు శుభకార్యాలలో.. మాజీ ఎంపీపీ



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

వివాహ, శుభకార్యాల్లో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ పాల్గొని అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామానికి చెందిన బండారి రాజు దంప తుల ఆహ్వానం మేరకు.. వారి కుమారుడు మల్లేష్ లావణ్య కుమారుని వివా హానికి, తెల్కపల్లి మండలం రాకొండ గ్రామానికి బుదుగం శ్రీనివాస్ దంపతుల ఆహ్వానం మేరకు.. వారి కుమారుడి వివాహానికి, జొన్నలగడ్డ గ్రామానికి చెందిన కాటం లక్ష్మయ్య దంపతుల ఆహ్వానం మేరకు.. వారి కుమా రుడు కాటం శంకర్ లావణ్య వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వ దిం చారు. చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన గుండ్రాతి శేషన్న గౌడ్ కుమార్తె సంతోషీ శ్రీదర్ గౌడు కుమారుడు కుమార్తె డోలహరణ కార్యక్ర మంలో పాల్గొని చిన్నారులను మాజీ ఎంపీపీ అక్షింతలు వేసి ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం,పీ,పీ, వెంట మాజీ సర్ప ంచ్ పగ డాల చిన్నయ్య , మాజీ ఎంపీటీసీలు రవికుమార్ , బధ్యా నాయక్, దేవేం దర్ వార్డ్ మెంబర్ బయ్యి రాముడు , మాజీ సర్పంచ్ బాలు నాయక్ , సురేష్ సీనియర్ నాయకులు, యువకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సంగీతకు ఘన సన్మానం



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బిజినపల్లి సంగీత రెండు నెలల క్రితం కానిస్టేబుల్‌గా సెలక్ట్ అయి విధులు నిర్వహిస్తున్నారు. బిజినపల్లి సంగీత దేవుడు తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బిజినపల్లి వెంకటయ్య, శారద దంపతుల కూతురు. ఆదివారం బిజినపల్లి సంగీత పుట్టినరోజు కావడంతో గ్రామానికి రాగా విషయం తెలిసిన గ్రామ మాజీ సర్పంచ్ వన్నేజు సత్యం ఇంటికి వెళ్లి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సంగీతను జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ కానిస్టేబుల్ సంగీతకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ బొల్లె శోభ, బొల్లె విష్ణు, బొల్లె వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే, నాయకులు



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని వివిధ గ్రామాలలో వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. అలాగే ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామంలో కొత్తులగిద్ద మాజీ సర్పంచ్ రంగన్న కూతురి వివాహ వేడుకల్లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ధరూర్,కేటీదొడ్డి, గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బసు హన్మంతు నాయకుడు పాల్గొని నూతన వధూ వరు లను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ధరూర్ మండల పరిధిలోని మన్నాపురం, గుడ్డెందొడ్డి, ధ్యాగదొడ్డి గ్రామాల్లో వివాహ, శుభకార్యాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకా ంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, ధరూర్ మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దర్శల్లీ, కర్రెప్ప నర్సిం హులు, రంగస్వామి,నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, హనుమంతురెడ్డి, స త్యారెడ్డి, డి. శేఖర్ నాయుడు, తిరుమలేష్, గంజిపేట రాజు, శ్రీరాములు, వెంక టేష్ నాయుడు, వీరేష్‌గౌడ్, జగదీష్, శ్రీనివాసులు, సుధాకర్, ఆంజనే యులు, పరుశురాం, రమేష్, ఆంజనేయులు, మధు కుమార్, కామేష్ నడి గడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చి బాబు, నాయకులు విష్ణు, ప్రేమ్ రాజ్, భూపతి నాయుడు, గొర్ల తిమ్మప్ప, నాగేష్, బీచుపల్లి, కే.పీరామకృష్ణ,సర్వేశ్, సుదర్శన్ పాల్గొన్నారు.





భౌతికకాయానికి నివాళి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చిన్నోనిపల్లి గ్రామంలో దేవేంద్ర బాబాయ్ ఉప్పరి వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు ఆయన స్వగృ హానికి వెళ్లి భౌతిక కాయానికి, పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆమె వెంట తిమ్మప్ప, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్య క్షుడు ఎండీ.మాజ్, పొగాకు ఈరన్న, నల్లగట్ల రాముడు పాల్గొన్నారు.